



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 24 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం 20 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




## అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

### రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది

### సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సాయి సూర్య , రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం




- బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- కేంద్రమంత్రి బడంఇ సంజయ్ విమర్శలు

## బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

పలు కీలక అంశాలపై చర్చ
ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి



## వైకాపాకు మరో షాక్

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా
- రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత
- పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన




## 6 గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం



హైదరాబాద్,సాయి సూర్య

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే.. ..అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు.

మిగతా 2లో

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

- 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సింఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంఓయూ



హైదరాబాద్,సాయి సూర్య

అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది.

మిగతా 2లో

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

### గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

### అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

### మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

### కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు




న్యూఢిల్లీ,సాయి సూర్య

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000

- మిగతా 2లో పేజిలో

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



- సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

- మిగతా 2లో పేజిలో



హైదరాబాద్,సాయి సూర్య

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్య వాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరా టంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి



## అబద్ధాలతో నిండిన బడ్జెట్

వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్‌సాయి సూర్య

తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం,

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 20 మార్చి 2025

# తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ తో అబ్దుల్ అజీజ్ భేటీ

హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈసందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన లో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు, రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123/- త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు. అలాగే ఫైళ్లూ, సర్వే పత్రాలూ, జిల్లాల వారీగా గెజెట్లూ, బోర్డు తీర్మానాల ప్రతులూ, పాత రికార్డులన్నీ తమకు అందచేయాలని కోరారు. దీని పై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రంజాన్ పండుగ తర్వాత ఇరు రాష్ట్రాల వక్ఫ్ బోర్డ్ చైర్మన్ లు,

బోర్డ్ సభ్యులు, అధికారులు కలిసి సమీక్షించి ప్రణాళిక రూపొందించి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఇరువురు చైర్మన్ లు నిర్ణయించారు.

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినం దుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు

## వైకాపాకు మరో షాక్

అమరావతి,మార్చి19 వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (÷ఉ) గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు.రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు.

## బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజి (తరువాయి)

భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధిం చడంలో కీలక పాత్ర పోషిస్తుం దని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చిం చామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు.

ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరు పతిలో పర్యటించాలని కోరారు.

# ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యేచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయంరూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని



మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్‌ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2

ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24, 439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,10 8కోట్లు, మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌం సరఫరాల శాఖ- రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ





సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ-రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదా యశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

## అబద్దాలతో నిండిన బడ్జెట్

బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను

నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన



మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు.

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

(మొదటి పేజి (తరువాయి)

కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
గురువారం 20 మార్చి 2025

## ఇబ్రహీంపట్నం స్థానిక సమస్యలపై మున్సిపల్ అధికారుల పర్యటన

సిపిఎం నాయకుల వినతితో స్పందించిన మున్సిపల్ అధికారులు.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19 ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని సిపిఎం పార్టీ నాయకులు గత కొన్ని రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ కు ఈనెల 10వ తేదీ వినతి పత్రం అందించగా ఎట్టకేలకే స్పందించి మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం పలు కాలనీలలో సిపిఎం నాయకుల సమక్షంలో పర్యటించారు. ఇబ్రహీంపట్నంలో గాంధీనగర్ ఏకలవ్య కాలనీ, మంచాల్ రోడ్, గాంధీనగర్, మహంకాళి నగర్, బృందావన్ కాలనీ, శ్రీ శక్తి కాలనీ, పలు కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెల్ మాట్లాడుతూ గాంధీనగర్ మహంకాళి నగర్ ఏకలవ్య కాలనీ బృందావన్ కాలనీ త్రిశక్తి కాలనీలో ప్రజల సమస్యలు విపరీతంగా ఉన్నందున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ సహకరించిసమస్యలు పై పర్యటన చేశారు. ఆయా కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సిసి రోడ్లు డ్రైనేజీ కరెంటు పోల్స్, నీటి సమస్య విపరీతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రజల సమస్యలు వెంటనే తీర్చాలని కోరారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రజల సమస్యలపై స్పందించి నెలకొని ఉన్న సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్ వెంట ఇంజనీరింగ్ గుణాకర్, మున్సిపల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ బాబురావు, టౌన్ ప్లానింగ్ అధికారి దినేష్ , మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్ రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశా, మున్సిపల్ కమిటీ సభ్యులు, చీమల ముసలయ్య చెనమోని శంకర్, నూతన గంటి పురుషోత్తం, అంబేద్కర్ శాఖ కార్యదర్శి మల్లెల దశరథ, కె.బాలరాజ్ సుశీల, కాలనీ ప్రజలు, పాల్గొన్నారు.

## తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు



చండూరు మార్చి 19 (సూర్య టుడే): చండూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థుల చేత ఘనంగా వీడ్కోలు పలికినారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాలని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ లో రాయడానికి పెన్నులను అందివ్వడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ విద్యార్థులను దీవిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఎగ్జామ్ లో ప్రతి క్వశ్చన్ ను ఒకటికి రెండుసార్లు చదివి ఆలోచించి వచ్చిన ఆన్సర్స్ ముందుగా రాయాలని విద్యా ర్థులకు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎడ్ల బిక్షం సీనియర్ ఉపాధ్యాయులు వాసంతి, నరసిం హారావు, ఉపాధ్యాయులు యాదయ్య, సైదులు, గిరి, వెంకటేశ్వర్లు, సతీష్, విజయలక్ష్మి, తదితరులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మృతికి సంతాపం తెలిపిన చేనేత

పరిరక్షణ సేవాసమితి (సిపిఎస్) నాయకులు

స్వర్గపురి వాహనం ఏర్పాటు





చండూర్ మార్చి 19 (సూర్య టుడే): చండూరు పద్మావతి కాలనీకి చెందిన గంజి మారమ్మ అనే పద్మశాలీ వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్)అధ్యక్షుడు చెరిపల్లి కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు ఏలె శ్రీనివాస్, చెరిపల్లి వెంకన్నతో పాటు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రావిరాల వెంకటేశం తదితరులు మృతదేహం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. సిపిఎస్ అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ స్వర్గపురి వాహనాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పద్మశాలీయులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, తన వంతు సహకారంగా పేదలను ఆదుకుంటానని తెలిపారు.

## ఘనంగా గట్టుప్పల్ మాజీ సర్పంచ్ ఇడం రోజా జన్మదిన వేడుకలు




చండూరు మార్చి 19 (సూర్య టుడే): గట్టుప్పల మాజీ సర్పంచ్ ఇడం రోజా జన్మదిన వేడుకలను అభిమానులు కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు సర్పంచ్ గా తన హయాంలో జరిగిన అభివృద్ధి ని అభిమానులు తెలియజేసారు. అనంతరం విద్యార్థులు స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి, మాదగాని సందీప్, ఖమ్మం రాజశేఖర్, చేరుపల్లి రమేష్, మాకం అజయ్, మొద్దు నవీన్, శంకర్ నారాయణ, నాగరాజు అరుణ్ , తదితరులు పాల్గొన్నారు.

## అరుణ్ ఐస్క్రీమ్ స్టోర్ ప్రారంభోత్సవం





తుర్కయంజాల్– సూర్య టుడే:తుర్కయంజాల్లో హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ వారి అరుణ్ ఐస్క్రీమ్ స్టోర్ను బుధవారం స్టోర్ యజమాని ఎల్.శ్రీనివాస్ తో కలిసి పలువురు నాయకులు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో షాపును ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితో యువత ఆర్థిక ప్రగతి సాధించాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

యువత స్వశక్తితో ఎదిగేందుకు ప్రాధాన్యమివ్వాలన్నారు. నాణ్యమైన ప్రొడక్టును సరసమైన ధరలకు అందించి ప్రజల మెప్పు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలుకొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, టి. పి. సి. సి సభ్యులు కాకుమాన్ సునీల్, మాజీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు పుల్లగుర్రం విజయానందరెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్రాజ్, నాయకులు వస్పరి బాబయ్య, చెక్క రఘు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19చింతపల్లి మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వర నగర్ గ్రామంలో కొండపై కొలువై ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగరేకుల నాగభూషణ్, మాజీ జడ్పీటిసి మాస మంజుల భాస్కర్,ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ధర్మకర్తలు, ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి, ఈసీ శేఖర్ గౌడ్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

కావలి బుగ్గ రాములు, మాధగోని జంగయ్య గౌడ్.



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19 ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి, ఈ సి శేఖర్ గౌడ్ (మామ)కు నామినేటెడ్ పదవి ఇవ్వాలనిమంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాము లు ముదిరాజ్, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ అన్నారు. మంచాల మండలం కేంద్రంలో విలేకర్ల సమావేశంలో కావాలి బుగ్గ రాము లు ముదిరాజ్,మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లోపని చేస్తున్న సీనియర్ నాయకులకు కార్య కర్తలకు సరైన ప్రాధాన్యత లేదని, కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులకే పార్టీ పెద్దలు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మంచాలమండలం నుండి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవి కోసం ఆరుట్ల గ్రామంనుండి కావాలిబుగ్గరాము లుముదిరాజ్ లోయపల్లిగ్రామంనుండి రామచంద్రి,చిత్త పూర్ నుండి జిలమోని పాండు ముదిరాజ్, తిప్పయిగూడగ్రామం నుండి జెనిగె కొమురయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు దరఖాస్తులు ఇచ్చి డైరెక్టర్ పదవి కావాలని పలుమార్లు విన్నవించుకు న్నారు. ఈ నలుగురు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అందులో బీసీ నాయకులు ఎ ఒక్కరికీ మార్కెట్ కమిటీ లో చోటు దక్కలేదన్నారు. మా మంచాల మండలంలో పార్టీ లోకి కొత్తగా వచ్చిన కొంతమంది నాయకులు మమ్మల్ని కాదని మీరు ఏ కార్యక్రమం చేసినా కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తాం అని మేము చెప్పిందే వేదమని సీనియర్ నాయకులను ఆందోళనకు గురి చేస్తున్నారు. అలాంటి నాయకుల వల్ల ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి చెడ్డ పేరు వస్తుందన్నారు. అలాంటి నాయకుల తీరు మార కుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గంపై దృష్టి పెట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని మొదటినుండి కోరుతూ పార్టీలో పని చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం లో కాంగ్రెస్ పార్టీలో సీనియర్, బీసీ మంచి పేరున్న నాయకుడు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెన్నంటే ఉంటున్న ఈ సి శేఖర్ గౌడ్ (మామ)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నామినేటెడ్ పదవి ఇచ్చిన్యాయం చేయాలని పత్రికా సమావేశంలో అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకటరమణారెడ్డి, మంచాల మండలం వైయస్ఆర్ యువసేన నాయకుడు లోంగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ భయాందోళన వద్దు

**బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి.**



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19మార్చి 21 న పదవ తరగతి వార్షికపరీ క్షలకు సిద్ధమవు తున్న విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దని బిసి సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి బజార్ బిక్షపతి అన్నారు. మండల పరిధిలోని ఎలిమి నేడు గ్రామంలో బుధవారం రోజున మాట్లాడుతూ ఈనెల 21 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, ఎస్ ఎస్ సి బోర్డు నియమాలను తూచా తప్పకుండా పాటించాల న్నారు. సమయాన్ని పాటిస్తూ విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షల కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు గానీ ఉపాధ్యాయులకు గాని టోల్ ఫ్రీ నెంబర్ గాని సంప్రదించవచ్చునన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన ఇటుకలగోవర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సూర్య న్యూస్ ప్రతినిధి మార్చి 19 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ%శీ% మంచాల మండల పరిధిలోని తన సొంత గ్రామం రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, అవసరమైన సామాగ్రిని అందజేసిన ఎంఎన్ఆర్ యువసేన టీం సభ్యుడు ఇటికల గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. చదువుతూ ఏదైనా సాధించగలమని, చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏండ్లు శూన్యం, 15 నెలల్లో అభివృద్ధి

**మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్**

**ప్రోసిడింగులు తెస్తే పనులు ఎందుకు చేయలేదు.**



కొత్తూరు, సూర్య టుడే (మార్చ్ 19)బీ కొత్తూరు మున్సిపాలిటీలో గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచి శిలాఫలాకాలికే పరిమితమైంది వాళ్లు పది సంవత్సరాల్లో చేయలేని, పనులను మేము 15 నెలల్లో పూర్తి చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కొత్తూరును దత్తత తీసుకొని అభివృద్ధిని మరిచారని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్లు పాలించిన మున్సిపాలిటీని పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. గతంలో మంజూరైన పనులను గత ప్రభుత్వం చేతకాక పనులు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు మొదలుపెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చెల్లించిందని తెలిపారు. కూరగాయల మార్కెట్ కు ప్రొసీడింగ్ ఇస్తే తొందరపడి కాంట్రాక్టర్ రూ. 50 లక్షలు పనిచేస్తే ఇప్పటివరకు రూపాయి చెల్లించలేదు. బిల్లులు చెల్లించక లైబ్రరీ మూతపడింది. కేటీఆర్ వచ్చి శిలాఫలకాలు వేసి వెళ్ళాడు. తర్వాత వాటిని పట్టించుకున్న నాధుడే లేడు వాళ్లు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విరమోని దేవేందర్ ముదిరాజ్, ఇందురి శ్రీనివాస్, కరోల్ల సురేందర్, పాశం కృష్ణ, చిలకమర్రి నరసింహ, నవీన్ చారి, జనార్ధన్ చారి, జెనీగా జగన్, ఎమ్మే సత్తయ్య, ఆంజనేయులు, జెగన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్.**

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19 సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా నేటి యువతరానికి ఆదర్శ ప్రాయురాలు అన్నారు. చిన్న వయసులోనే ఎర్ర జెండాను బట్టి గేరిల్ల శిక్షణ తీసుకొని సాయుధ పోరాటంలో రజాకార్ల గడగడలాడించిన ధీర వనిత అని గుర్తుచేశారు. భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలిచి ఎన్నో గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన తల్లి స్వరాజ్యం శత్రువుల కళ్ళుగప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యూహకర్త సొంతంగా పాటలల్లి మహిళలను ఉద్యమాల వైపు మళ్లించిన చైతన్య దీప్తి మహిళా సంఘం నేతగా ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమై ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి మల్లు స్వరాజ్యం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాలలో నిరంతరం ప్రజల పక్షాన ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతీ యువకులకు ఉద్యమాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. సాయుధ పోరాటం ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచితే నేడు ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు దార దత్తం



చేస్తుందన్నారు. మల్లు స్వరాజ్యం పోరాటస్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, ముసిలయ్య, పురుషోత్తం, ఆనంద్, జంగయ్య, యాదగిరి, దశరథ, రవి, శ్రీకాంత్, మహంకాళి, స్వామి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులోకి సాండ్ బజార్ ఏర్పాటు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19 రంగారెడ్డి జిల్లా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నగరం చుట్టూ ప్రతి 30 కిలోమీటర్లకు ఒక సాండ్ బజారును ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మినరల్డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్కుమార్ ఏరావతారి, రాష్ట్ర గనులు భూగర్భ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీశ్రీధర్, డైరెక్టర్ శశాంకలతో కలిసి రాజేందర్ నగర్ నియోజకవర్గం వట్టినాగులపల్లిలో సాండ్ బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి మాట్లాడుతూ దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించినప్రభుత్వం సన్నా ఇసుకకు రూ. 1800/-లకు అదే విధంగా దొడ్డు ఇసుకకురూ. 1600/-లకు చొప్పున ఆన్లైన్లో బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగాఉంటుందని తెలియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగదారులకు అందుబాటులోఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరి శ్రీధర్ మాట్లాడుతూ గృహనిర్మాణాలు చేసుకునే ప్రజలకు అతి తక్కువ ధరలకు అందుబాటులోకి తేవాల నేఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ ధరలను నిర్ణయించిందని ఆయన అన్నారు. ఇష్టానుసారంగా రేట్లు పెంచుతూ ప్రజలకు ఇసుకను అందుబాటులో లేకుండా ఎక్కువధరకు అమ్మడాన్ని అరికట్టుటకు ప్రభుత్వం ధర నిర్ణయించిందని అన్నారు. %ు+వీణజ% ద్వారా హైదరాబాద్ నగరానికి మూడు ప్రాంతాల్లో సాండ్ బజార్లనుఏర్పాటు చేయడంతోపాటు నగరం చుట్టూ ప్రతి 30 కిలోమీటర్లకు ఒక సాండ్ బజారును ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా దళారి వ్యవస్థ ఉండదనిసరసమైన ధరలకే ప్రజలకు ఇసుక లభిస్తుందని ఆయన తెలిపారు.



రాష్ట్ర గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ శశాంక మాట్లాడుతూ ఇసుక అనేది ఈరోజుల్లో నిత్యావసర వస్తువులాగా నగరంలో ఎక్కువగా ఉపయోగంలో ఉన్నందునప్రభుత్వం దీన్ని గమనించి నగరం చుట్టుపక్కల సాండ్ బజారును ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన ఇసుకను తక్కువ ధరలకే ఇచ్చేందుకు ఈ సాండ్ బజార్లనునెలకొల్పడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి సుశీల్ కుమార్, ఏడి మైన్స్ నర్సిరెడ్డి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, బిల్డర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి చౌరస్తాలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ లకు 42%రిజర్వేషన్ లో అసెంబ్లీ మంత్రి వర్గం ఆమోదం తెలిపినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు బుధవారం చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేయడంచేశారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీ హరినాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండలం కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్, మాజీ కో ఆప్షన్లు జంగీర్, రీయాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. వెంకట నరసింహ్మా రెడ్డి, పూరషోత్తం రెడ్డి, గోవిందురవి, తంగేళ్ళ శివకృష్ణ, దాసరి రాజు, బండ్ల నాగయ్య కుర్మేటి కృష్ణయ్య, గార్లపాటి వెంకటయ్య నడింపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాగేష్, శ్రీను, గొడ్డటి రమేష్, జానీ, తుళ్ళ రాజు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**- కురుపాటి గణేష్**



చండూర్ మార్చి 19 (సూర్య టుడే): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ పోరాటానికి బాసట గా నిలిచి, భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా, పార్లమెంటరీ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకి విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో, ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డికి మాదిగ విద్యార్థులు, మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు, ప్రత్యేకంగా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉద్యమాన్ని నడిపిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని, యువత భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడంమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోవాలని ఆయన కోరడం జరిగింది.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

గురువారం 20 మార్చి 2025

# యువత,విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 19 కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహీద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అనంతరం కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలునిచ్చారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు

దేశంకోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు "సే నో టూ డ్రగ్స్" నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం జరుగుతుంది. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు భారతదేశ సంపద దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి దక్కాలని బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు. కాబట్టి ప్రతి ఒక్కరికి దేశ సంపద అందాలి అంటే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ పాలకుల మీద తిరగబడ్డ వలసిన అవసరం ఉంది. నేటి యువతకు నేటి విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వీరుడుగా మాత్రమే అందరికి తెలుసు కానీ నీ అతనొక అధ్యయనశీలి,అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు వ్యాసాలు చూస్తే అప్పటికి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ %ాఖీ×,ణఖీ×% నాయకులు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జెల్లెల ఇద్ది రాములు బుడిగ వెంకటేష్, పొట్ల రాకేష్, దున్న రవి, రామావత్ రాజేష్,ఉప్పల గణేష్, లతా నియల్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

నిజామాబాద్,మార్చి19 రాష్ట్రంలో బీజేపీకి కొత్త బలం చేకూరుతోందని,పార్టీని జిల్లాలో విస్తరిస్తామని భారతీయ జనతా యువమోర్చా నేత న్యాలం రాజు అన్నారు. తెలంగాణలో బీజేపీ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమవుతోందన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విముఖత చూపుతున్నారని, రాబోయే రోజుల్లో నేతలు ఆ పార్టీకి రాంరాం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ ఏర్పడిందన్నారు. బీజేపీకి ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. క్రమశిక్షణతో కూడిన పార్టీగా బీజేపీకి గుర్తింపు ఉందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పార్టీగా బీజేపీ ప్రజల మనసుల్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. దేశంలో దళిత సామాజిక వర్గాలకు బీజేపీ పెద్దపీట వేస్తోందని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానకి కృషి చేస్తానని తెలిపారు.

## ఇంఫాల్‌లో మళ్లీ ఘర్షణలు

ఇంఫాల్,మార్చి19: మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్ మరియు హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత .. ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు- ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

## ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

### ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత

### యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన




లక్నో,మార్చి19 తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటు-ంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది.

దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టు-పక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళుతున్నట్లు- చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటు-ంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు

## హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి(2,00,009/-) రెండు లక్షల తొమ్మిది రూపాయలు విరాళం ప్రకటించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 19

మండల కేంద్రంలోని కొర్ర తండ గ్రామపంచాయతీలో కొలువుదీరుతున్న హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషిగా రెండు లక్షల తొమ్మిది రూపాయలు(2,00,009/-) విరాళం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. వీరాళం ప్రకటించిన రమేష్ నాయక్కు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్ల మాత కరుణ కటాక్షాలు నియోజక ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. హింగ్ల మాత చాలా శక్తివంతమైన దేవత అని మాన నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొర్ర తండలో హింగ్ల మాత గుడి నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా హింగ్ల మాత ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై అదేవిధంగా కొర్ర తండా ప్రజలపై ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి బావోజీ ఖండ్య నాయక్,గోపాల్ నాయక్, పూజారిలు లక్కీరామ్, తుల్సిరామ్,తండా పెద్దలు బాగుడు, కొమ్య, ఛత్రియ, నామ,మొత్య,తనేశా,నాను, శంకర్,హేతిరం,గొర్య, తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజ్ నాయక్,యువ నాయకులు చైతన్య నాయక్,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 19 ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది.59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. మాదిగలున్న గ్రూప్ 2 లోని 18 కులాలను కలిపి తొమ్మిది శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ ఎ బి సి వర్గీకరణ కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో వర్గీకరణ శాసనసభలో ఆమోదం పొందడం జరిగింది. కొండమల్లేపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మారుపాక గోపాల్ మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు కూర సాలయ్య మాదిగ, మండల కార్యదర్శి పంది అనిల్ మాదిగ, మాజీ సర్పంచులు పంది రుద్రమ్మ శ్రీను, గడ్డం శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య మాదిగ, చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వసుకుల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఓస్కుల బక్కలయ్య మాదిగ, అందుగుల జానయ్య మాదిగ, ఓస్కుల వెంకటేష్ మాదిగ,ధోనియాలా గ్రామ శాఖ అధ్యక్షులు అందుగుల శ్రీను మాదిగ,కొలముంతల్ పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల యాదయ్య మాదిగ. గ్యార యాదగిరి మాదిగ, కాలాగోని రమేష్ గౌడ్, వస్కుల కృష్ణయ్యమాదిగ , శ్రీను, %వీ=ూా% నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సోలిడార్ తెలంగాణ బదిరిల పాఠశాలలో అన్నదానం



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 19

అర్హటిక్ యోగ వ్యవస్థాపకులు,ఆధునిక ప్రాణిక్ హీలింగ్ వ్యవస్థాపకులు మాస్టర్ చోవా కోక్సోయ్ మహా సమాధి రోజు సందర్భంగా గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో పళ్ళు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ చోవాకోక్సోయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అందించిన యోగ, ప్రాణిక్ హీలింగ్ యొక్క గొప్పతనాన్ని వివరించారు .పట్టణానికి చెందిన వింజమూరి సత్యనారాయణ అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరివార్ కొండమల్లేపల్లి శక్తిపీఠం నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి, డాక్టర్ చెన్నుపాటి శ్రీహరి గోపాల చారి ఏరుకొండ రాము ,బచ్చు వెంకటేశ్వర్లు, ధనమ్మ, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, ఉపాధ్యాయులు సురేష్, చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండలం పేద కుటుంబాలకి ఆర్థిక సహాయం అందచేస్తున్న కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



గుడిపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 19గుడిపల్లి మండలం అంజనాపురం గ్రామానికి చెందిన సూరబోయిన కుటుబానికి ఆర్థిక సహాయం అనూష చిన్న వయసులో మరణించడం జరిగి ంది మరణ వార్త తెలుసుకున్న కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు వారి భౌతిక కాయనికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరమ శించడం జరిగింది అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 4000 రూపా యలు ఆర్ధిక సహాయం చేశారు వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్ర యాదగిరి గారి %వీ=ూా% మండల అధ్యక్షులు యర్ర వంశీ బోడ అంజి గ్రామస్తులు పలువురూ పలుగొన్నారు %చీ%. వెంకటయ్య (హండు) చనిపోవడా ము తో దినలకు 500 మంది కి సరిపడే కిరణం సమాను సుమరు 7000 వేల వారికి మానవతాదృక్పదం అర్థికసహాయం చేసిన కుంరెడ్డి రాజశేఖరరెడ్డి నిమ్మల సత్తి, %ఎష్ట%.హరీష్ ,జినుకల అంజి సాంబదిత కుటుంబ సబ్యులు యాదమ్మ పాల్గొన్నారు

## వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- గ్రామానికి,అవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలి.
- నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్
- చింతపల్లి మాజీ జడ్పీటిసి • కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి.



చింతపల్లి, సూర్యుటుడే న్యూస్ ప్రతినిధి మార్చి 19వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ఒక శుభకార్యంలో పాల్గొని అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని సూచించారు.మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శమని అన్నారు.గ్రామాలలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి మండల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆమె సూచించారు.

# తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ తో అబ్దుల్ అజీజ్ భేటీ

హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈసందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన లో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు, రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123/- త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు. అలాగే ఫైళ్లు, సర్వే పత్రాలూ, జిల్లాల వారీగా గెజెట్లూ, బోర్డు తీర్మానాల ప్రతులూ, పాత రికార్డులన్నీ తమకు అందచేయాలని కోరారు. దీని పై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రంజాన్ పండుగ తర్వాత ఇరు రాష్ట్రాల వక్ఫ్ బోర్డ్ చైర్మన్ లు,

బోర్డ్ సభ్యులు, అధికారులు కలిసి సమీక్షించి ప్రణాళిక రూపొందించి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఇరువురు చైర్మన్ లు నిర్ణయించారు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినం దుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు

# వైకాపాకు మరో షాక్

అమరావతి,మార్చి19 వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి చైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (÷ఉ) గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు.రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజి (తరువాయి)

భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధిం చడంలో కీలక పాత్ర పోషిస్తుం దని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చిం చామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు.

ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరు పతిలో పర్యటించాలని కోరారు.

# ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యేచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయంరూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని







మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్‌ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2

ద్వారా హెచ్‌ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24, 439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,10 8కోట్లు, మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌం సరఫరాల శాఖ- రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదా యశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

# అబద్దాలతో నిండిన బడ్జెట్

బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన



మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

(మొదటి పేజి (తరువాయి)

కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక www.saisuryaa.com
గురువారం 20 మార్చి 2025




## %హా%్రా% మధ్యలోనే రద్దు చేస్తున్నారా.. అయితే ఇది కచ్చితంగా తెలుసుకోవాలి..

కొన్నాళ్లుగా స్టాక్ మార్కెట్ల సూచీలు నేలనే చూస్తున్నాయి. రోజులు గడుస్తున్నా పరిస్థితుల్లో స్వల్ప మార్పులే కనిపిస్తున్నాయి. ఈ ధోరణికి భయభ్రాంతులకు గురవుతున్నారు పెట్టుబడిదారులు. మార్కెట్లు కోలుకోవనే నిర్ణయానికి వచ్చి ఎక్కువ శాతం లను రద్దు చేయడం ప్రారంభించారు. 2025 జనవరిలో ఒక్కటే 5.14 లక్షల మంది నిలిపివేశారు. ఇలా పాత ల సంఖ్యతో పాటు కొత్తగా %వా×ూ% నమోదు చేసుకునేవారి సంఖ్య కూడా భారీగా తగ్గుతూ వస్తోందని మ్యూచువల్ ఫండ్‌ల అసోసియేషన్ ఆఫ్ ఇండియా డేటా వెల్లడించింది. ఇలాంటి స్థితిలో కొనసాగించాలా.. రద్దు చేయాలా.. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం.




# అమెజాన్ సంచలన నిర్ణయం..

## వారందరి ఉద్యోగాలు ఊస్ట్..

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. మరికొన్ని రోజుల్లో ఉద్యోగులకు షాక్ ఇవ్వనుంది. ఖర్చులు తగ్గించుకునే పనిలో భాగంగా మెగా కాస్ట్ సేవింగ్ డ్రైవ్ మొదలుపెట్టింది. పెద్ద మొత్తంలో ఉద్యోగాలు తీసేందుకు సన్నాహాలు చేస్తోంది. మరికొన్ని నెలల్లో 14 వేల మేనేజర్ స్థాయి ఉద్యోగులను ఇంటికి పంపాలని చూస్తోంది. ఇలా చేయటం ద్వారా సంవత్సరానికి 210 నుంచి 360 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జనరల్ మేనేజర్, ఆపరేషన్స్ మేనేజర్, సేల్స్ మేనేజర్, మార్కెటింగ్ మేనేజర్, ప్రాజెక్ట్ మేనేజర్, హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ పదవుల్లో ఏకంగా 1,05,770 మంది ఉన్నారు. కోతల తర్వాత ఆ సంఖ్య 91,936కు పడిపోతుంది.

**గత జనవరిలోనూ కోతలు..**

అమెజాన్ సంస్థ ఎక్కడికక్కడ ఖర్చుల భారాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తోంది. తరచుగా ఉద్యోగులను తీసేస్తోంది. గత జనవరి నెలలో కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న డజన్ల కొద్ది ఉద్యోగులను ఇంటికి పంపేసింది. అంతేకాదు.. అమెజాన్ నార్త్ అమెరికా స్టోర్స్ విభాగంలోని మరికొంతమంది ఉద్యోగాలను కూడా తీసేసింది. ఒక్క 2023 సంవత్సరంలోనే అమెజాన్ కొన్ని వేల మందిని ఉద్యోగాలనుంచి తీసేసింది. ఆ సంవత్సరం అమెజాన్‌లో పని చేస్తున్న 27 వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోయారు. కేవలం రెండు రౌండ్లలోనే వీరందరి ఉద్యోగాలు పోయాయి. 2024 సంవత్సరంలోనూ అమెజాన్ వందలాది మంది ఉద్యోగులను పని నుంచి తీసేసింది.

**వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ముగింపు..**

అమెజాన్ సీఈఓగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అలవాటు పడ్డవారికి యాండీ




తీసుకునే నిర్ణయాలు తలనొప్పిగా మారాయి. యాండీ 2024లో వర్క్ ఫ్రమ్ హోమ్ మీద కూడా కీలక నిర్ణయం తీసుకున్నాడు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వారు వారంలో 5 రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని ఆదేశించాడు. అలా కుదరకపోతే వేరే జాబ్ చూసుకోమని అన్నాడు. కేవలం అమెజాన్ మాత్రమే కాదు.. కొన్ని పెద్ద పెద్ద కంపెనీలు కూడా కోతలు చేపట్టాయి. మోర్గాన్ స్టేన్‌లే, గోల్డ్‌మ్యాన్ సాచ్, ఇంటెల్ కంపెనీలు ఈ సంవత్సరం కూడా ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో పడ్డాయి. వేల సంఖ్యలో ఉద్యోగాలు పోనున్నాయి.

# రెండేళ్ల క్రితం రూ.300, ఇప్పుడేమో రూ.2300..ఇన్వెస్టర్లకు పైసలే పైసల్..

స్టాక్ మార్కెట్ గురించి అనేక మందికి భిన్నాభిప్రాయాలు ఉంటాయి. కానీ మీరు ఈ వార్త గురించి తెలుసుకుంటే మాత్రం ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఓ కంపెనీ షేర్లలో పెట్టుబడులు చేసి పలువురు రెండేళ్లలోనే కోటీశ్వరులయ్యారు. %దేశంలో స్టాక్ మార్కెట్ ద్వారా ప్రతి రోజు కూడా అనేక మంది లాభపడుతుండగా, అదే సమయంలో మరికొంత మంది నష్టపోతున్నారు. కానీ ఇదే సమయంలో కొంత మంది వారు పెట్టుబడులు చేసిన కంపెనీల షేర్ల ధరలు అమాంతం పెరగడంతో వారికి భారీగా లాభాలు వస్తుంటాయి. ఇప్పుడు కూడా అచ్చం అలా కాదు, అంతకు మించి జరిగింది. ఏమైందంటే రెండేళ్ల క్రితం రూ. 300 వద్ద ఉన్న %=×=% పవర్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ షేర్లు ఇప్పుడు రూ. 2300 స్థాయికి చేరుకున్నాయి. దీంతో ఈ కంపెనీలో పెట్టుబడులు చేసిన మదుపర్లకు మంచి లాభాలు వచ్చాయి.
నికి ముందు ఈ కంపెనీ స్టాక్ ధర




ఈ కంపెనీ స్టాక్ ధర 2023 మార్చి 31న రూ. 300గా ఉంది. కానీ ఇప్పుడు మార్చి 19, 2025 నాటికి రూ. 2300.60కు చేరుకుంది. అంటే రెండేళ్లలోనే ఈ సంస్థ స్టాక్ ఏకంగా 2000 రూపాయలు పెరిగింది. దీంతో ఈ సమయంలో ఈ కంపెనీలు పెట్టుబడులు చేసి అలాగే ఉంచిన వారు కోటీశ్వరులు అయ్యారని చెప్పవచ్చు. ఎలాగంటే ఈ కంపెనీ స్టాక్ ధర రూ. 300 ఉన్నప్పుడు ఓ 5 వేల షేర్లను కొనుగోలు చేస్తే వాటి విలువ రూ. 15 లక్షలు అవుతుంది. కానీ ఇప్పుడు వాటి విలువ రూ. 1,150,000కు చేరుకుంది. అంటే మీ పెట్టుబడి అనేక రెట్లు పెరగడంతోపాటు మీరు కోటీశ్వరులుగా మారిపోయారు.

## పలు స్పాన్సర్ షిప్ లపై బోర్డు చర్చ

### సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!



ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్మ్యులాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు.

## చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!





ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్




కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు.

## చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు.




## బాల్ బాయ్ ఉంది కెప్టెన్ వరకు..

ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో తాను బాల్ బాయ్‌గా వ్యవహరించానని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగిన మ్యాచ్‌ను బాల్ బాయ్‌గా దగ్గరుండి చూశానని గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. ఆ మ్యాచ్‌లో ఆర్‌సీబీ తరఫున బరిలోకి దిగినరాస్ టేలర్‌తో మాట్లాడానని తెలిపాడు.'నేను గల్లీ క్రికెట్ ఆడుతూ పెరిగాను. ముంబై అండర్ 14కు ఆడుతున్న సమయంలో మా జట్టులోని అందరికి బాల్ బాయ్స్‌గా బాధ్యతలు అప్పగించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 20 మార్చి 2025



# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం.

తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మోహన్‌లాల్



భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లెట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది.

# ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా

– షాలిలీ పాండే



'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రభుదేవ

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్, దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది.

# చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని



తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com